Regd. No. H. NL 18

విడి ప్రతి 50 పైసలు

శుక్రవారం 26-1-1979

అన్ని రకముల ఇనుపసామాన్లు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగ్లేరు మరియు చీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలకు విచ్చేయండి.

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు, సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3.
ఫోన్ నెం. 2017

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 4

ORGANO
RUBBER ROLLS
ELEPHANT BRAND
వినుగుమార్కు రబ్బర్ రోలర్సునే వాడండి
ఆర్గానో రబ్బర్స్ ప్రై. లి. ఢిల్లీ
బ్రాంచి: విజయవాడ-4

# చెన్నారెడ్డికి నెల్లూరు స్వాగతం 'నభూతో...'!



ప్రజలకు అభివందనం చేస్తున్న డాక్టర్ చెన్నారెడ్డి దంపతులు

"ఏంత వరకు చూడలేద"న్నాడొక వయోవృద్ధుడు.

"ఈ వేడుక ఇక చూడలేన"న్నాడొక యువకుడు.

'కన్నుల పండుగ' అని ఇక మరొక దాన్ని వర్ణించలేనన్నాడొక కవి.

'భరక స్వర్గభ్రాంతి' (స్వర్గ సన్నిభాంతి మాదిరి) కల్గించారన్నాడొక పండితుడు.

19 తేది రాత్రి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారి ఆగమనంకోసం వెయ్యికళ్ళతో ఎదురుచూస్తే లభించినా, తన నాయకుడి పట్ల విశ్వాసం, భక్తిభావం అనికూడా అనకొవచ్చు.

చెన్నారెడ్డిగారి విషయమే తీసుకొందాం - ఆయన షష్టిపూర్తి జరుపుకొని వస్తున్నారు. ఆయన తమ నాయకుడు. మరి ఆయన్ను ఎంత ఘనంగా స్వాగతిస్తే తమకది అంత తృప్తినిస్తుందనుకోవడం సహజమే కదా? నాయకుడి మీద అంతటి అభిమానం ఉండడం అభిలషణీయమే కదా?

## షష్టిపూర్తి యాత్ర

లతో, విలవిల కాంతులతో, సర్వాలంకార శోభితమైన నెల్లూరు నగరాన్ని చూచి అన్నమాటలివి. ఆ స్వాగతం అపూర్వం అద్వితీయం అసాధారణం అనన్య సామాన్యం-అని విశేషణాలతో పేర్కొన్నా అతిశయోక్తి అనిపించవచ్చునేమో కానీ, నిజానికి అది కన్నుల పండుగే అంతటి వైభవం మున్నెన్నడూ జరగలేదన్నదీ వాస్తవమే; ఇకముందు జరగదేమో అన్నదీ సబబైన సందేహమే!

అధికారానికి కైవారాలెత్తడం, బ్రహ్మరథం పట్టడం అంతటా సర్వసాధారణంగా జరిగేదే అయినా, అందులోనూ మన నెల్లూరుకొక ప్రత్యేకత ఉందన్నమాట ఉన్నమాటే (చూడండి 2 పేజీ) దాన్ని కేవలం అధికార వ్యామోహం అని వ్యక్తి పక్తియులు విమర్శ బాణాలు వదలడం మామూలేకాని, దాన్ని ఇంకొక కోణం ఆ దృష్టితో చూడగల్గితే అది సముచితమే, సమంజసమే.

చెన్నారెడ్డిగారికి హైదరాబాదులో షష్టిపూర్త్యుత్సవాలు రాజధాని స్థాయిలో జరిగితే, నెల్లూరుజిల్లా స్థాయిలో అంతే అత్యంత ఘనంగా జరిగాయని చెప్పవచ్చు. హైదరాబాదు షష్టిపూర్తి తర్వాత ప్రతి జిల్లాలోనూ ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి కానీ, మన నెల్లూరులో జరిగినంత ఆడంబరంగా, వైభవంగా మరెక్కడా జరగలేదని అంటున్నారు.

మద్రాసులో సౌండ్‌లైట్ అని ఒక ప్రాంతముంది. అక్కడ వెయ్యి దీపాల మంటపం వుండేదట. అది ఇప్పుడు లేకపోయినా ఆ పేరు మాత్రం నిల్చిపోయింది. అట్లాగే 19 తేది రాత్రి నెల్లూరుకూడా వెయ్యిదీపాల మంటపం అయింది. కర్తే ఖాజాపేట మొగలాలనుంచి కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అవరణందాకా ఒకొక దేవేంద్రనగరమా అనిపించేట్టు అలంకరించారు. విద్యుచ్ఛక్తిచేత రకరకాల విన్యాసాలు చేయించారు. రోడ్డు కిరువైపులా బారులుతీర్చిన బార్‌లైట్లతో నెల్లూరు దగద్ధగాయమానంగా వెలిగిపోయింది; వింత కాంతులతో శోభాయమానంగా కన్పట్టింది. దారిపొడవునా స్వాగత తోరణాలు, అక్కడక్కడా బ్రహ్మాండమైన ఆర్చీలు, వాటిమీద చెన్నారెడ్డిగారి చిత్రపటాలు, స్వాగత వచనాలు అది వర్ణించడానికి అలవికాని వేడుక; కళ్ళారా చూచితీరాల్సిన వైభవం. చెన్నారెడ్డిగారు నాలుగుగంటలు ఆలస్యంగా వచ్చారు. స్మరావడమే మేలయింది. ఈలోగా జనం తీరిగ్గా ఆ కాంతివైభవాన్ని తిలకించగల్గారు. అసలు ఆ మయసభను చూడడానికే జనం విపరీతంగా వచ్చారు. కళ్ళు మిరుమిట్లుగొల్పేట్లున్నాయట అలంకరణలు, చూచివత్తాము రారండి - అన్నట్టు వచ్చిన ఆడవాళ్ళతో, దంపతులు, ముసలిముతకా, పిల్లాజెల్లలతో జనసేన్తే రాజపట్టుండింది ఆ మైలుదూరం. వందచందమామలు ఒకేసారి ఉదయించినట్లుండిన ఆ రాత్రి నెల్లూరు తన నిజస్వరూపాన్ని కనుమరుగు చేసుకొని, జనానికి కాసేపు కమలుపండుగ చేసింది.

7 గంటలకు వస్తారనుకొన్న ముఖ్యమంత్రి 10 గంటలకు వచ్చారు. ఆయనతో సతీమణి శ్రీమతి సావిత్రమ్మ, చిన్న కుమార్తె, అల్లుడు, ఇద్దరు కోడళ్ళు, మనమళ్ల వగైరా బంధుజాలం, రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి, ఎమ్మెల్యే శ్రీమతి ఉమావెంకట్రామరెడ్డి తదితర మిత్రబృందం వచ్చారు. దర్గామిట్టలోని 'పొగాకు అతిథిగృహం'లో విడిదిచేశారు. అక్కడ మన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు తదితరులు స్వాగతించారు. శ్రీమతి రేబాల దమయంతి బృందం ముఖ్యమంత్రికి మంగళహారతి యిచ్చింది. తిరుపతిలో ముండన శిరస్సుకైవచ్చిన చెన్నారెడ్డిగారికి జనార్దనరెడ్డి ఒక 'కలికితురాయి'

—కొరవ 7 వ పేజీలో



ముఖ్యమంత్రి ఉత్సవంలో ప్రజావెల్లువ, విద్యుత్కాంతుల శోభ



సభావేదికమీద 'జమీన్‌రైతు' లో నిమగ్నమైవున్న ముఖ్యమంత్రి

# ఉన్నాలెరాటు —

## * చెన్నారెడ్డి బ్రహ్మోత్సవం
## * నిద్రాహారాలు జయించిన గురుశిష్యులు

** యథార్థవాది **

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి బ్రహ్మోత్సవాన్ని సింహపురీయులు కళ్ళు తిగేళ్ళపడేటట్టు తిలకించారు. మరచిపోలేని మహోత్సవం అది. నెల్లూరు మున్నెన్నడు కనీవినీ ఎరగని సంబరం సంరంభం అది.

గతంలో నాలుగు పర్యాయాలు ఇటువంటి అట్టహాస ప్రదర్శనలు జరిగాయి. నీలం సంజీవరెడ్డి, కామరాజు గార్లకు నీరాజనం పట్టారు. ఒకసారి కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకును శత్రు దుర్భేద్యమైన కాగితాల కోటగా మార్చి అందులో బ్రహ్మానందరెడ్డి గారిని కొలువుదీర్చారు. ఆ రెండూ ఆనం వారి ప్రాభవాన్ని చాటేవే, 'అబ్బా' అని ముక్కు మీద వ్రేలు వేసుకొనే కార్యక్రమాలు. ఈ మూడింటి మొదటి రెండింటి ఆధ్వర్యం స్వర్గీయ ఎ.సి.సి. మూడవ దాని మూలకర్త ఆనం సంజీవరెడ్డి. నాల్గవది ఒకటి జరిగింది— దామోదరం సంజీవయ్య అల్లూరు సత్యనారాయణరాజు గార్లకు బ్రహ్మరథం పట్టిన సందర్భాలవి. ఏ. సి. సి మంత్రిత్వాన్నుండి తొలగించిన తర్వాత ఆ వేదిలో ఆ పూపుగా ఆనం వ్యతిరేకవర్గంవారు చేసిన బలప్రదర్శన అది. ఈనాటి జనతాపార్టీ నాయకుడు శ్రీ బి.సి. కొండయ్య ప్రశస్తులు అంటి ప్రదర్శనకు అధినత్యం వహించారు. అదీ అదిగొప్పది, అపూర్వమైనది, అనితరసాధ్యం అనుకొన్నది. కానీ చెన్నారెడ్డిగారి షష్టిపూర్తి బ్రహ్మోత్సవం ఆ నాలుగింటి తలదన్నేదిగా జరిగింది! మరదాను – ఆ నాలుగింటి మధ్యలో మరొకటి జరిగింది. ఒకసారి స్వతంత్రపార్టీ నాయకుడుగా ఈ చెన్నారెడ్డిగారినే పూలరథంలో పూరేగించారు; దాని పెత్తనం పెళ్ళకూరు వారిది.



షష్టిపూర్తి పెండ్లికొడుకు

ఉత్సవము, తప్పెట్లు, తాళాలు, మోత డిండులు, కీలుగుర్రాలు, బొమ్మబొమ్మలు, పోతులు పూలబట్టలు, వెదురుపీర పూల తోరాల విన్యాసం... ఇవన్నీ పాతవే, ఆనం వారు ప్రారంభించినవే, ఆ తర్వాత వారి వ్యతిరేకులు అనుసరించిన విన్యాసే! ఈసారి వర్ణనాతీతం - అన్ని విద్యుద్దీపాలంకరణ. ఈ రెండూ కలిసి సింహపురి కలియుగ వైకుంఠమే అయిపోయింది. నెల్లూరీయులు ఎన్నడూ చూడని దృశ్యం అది. జనసందోహం కూడా అంతగా ఏనాడూ రాలేదు. ఇటువంటి సందర్భాలలో లారీల్లో, ట్రాక్టర్లలో జనాన్ని తోలుకురావడం అలవాటు. మొన్న 'సంబరం' చూడటానికి రంగడి రథోత్సవానికి వచ్చినట్టుగా ఎవరంతట వారు ఎగబడ్డారు. పత్తేఖాన్‌పేట సెంటర్ మొదలు గాంధీబొమ్మదాకా ఈ మైలు దూరం త్రొక్కిసలాడు జనవాహినిగానే వుండింది. విశేషం - ఏడుకొస్తాడన్న ముఖ్యమంత్రి పదకొండుకొచ్చినా, పదకొండుకు ముగుస్తుందన్న సభ రెండుగంటల వరకు కొనసాగినా ఒక్కపిట్ట కదలలేదు. అదేకాదు; సభలో ఉపన్యాసాలన్నీ కొత్తపాళాలైనా సూదిపడినా వినబడేంత నిశ్శబ్దంగావుండినారు జనం - ఆ చలిలో, ఆ మంచులో! వారి ఓపిక, సహనం ఆశ్చర్యకరమే!



19వ తేది నెల్లూరులో పూరేగింపుకు ముందు పెండ్లికొడుకుగా కలపాగాతో ముస్తాబు చేయబడుతున్న ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి



నెల్లూరులో చెన్నారెడ్డిగారి ధర్మపత్ని సావిత్రీదేవిని పసుపుకుంకుమలతో సత్కరిస్తున్న రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి సతీమణి రాజ్యలక్ష్మమ్మ.

ఇటువంటి మహోత్సవాలు జరిగినప్పుడు చేసినవారు దీవెనలు తినడమో, చేయించుకున్నవారికి భయంకరంగా ఓసూయకు గురికావడమో అనవాయితీ. నీలం సంజీవరెడ్డికి ఏ.సి. అంతగా బ్రహ్మరథం పడితే, కళింగన ఆయన్ను 'శిక్కమణి' అని తిట్టారు. 'ఉక్కుమనిషి' అన్న అల్లూరి ప్రశంసను సహించలేదు! ఏ.సి.కి సంజీవరెడ్డి తన మంత్రివర్గంలో స్థానమే ఇవ్వలేదు. సంజీవయ్యకు అంతగా జేజేలు చెప్తే కొండయ్య వర్గాలకు ప్రమోషనేమీ రాలేదు చెన్నారెడ్డి! ఆనాడే రథోత్సవం చేసిన పెళ్ళకూరు ఈనాడూ పొదా శాసనసభ్యుడే! బ్రహ్మానందరెడ్డికి బహావరక్ పలికిన సంజీవరెడ్డి, చెన్నారెడ్డిని 'నభూతో నభవిష్యతి' అన్నట్లుగా సన్మానించిన జనార్దనరెడ్డి ఇది జరిగే సమయంలో మంత్రులే నవకోండి! అంతెందుకు ఇటువంటి బ్రహ్మాండమైన కార్యక్రమాలవల్ల లాభపడేదెవరు? ఆ జరుపుకు అనుభవం ఒకరిది, అసూయ జంకొందరికి మిగలడమేనా దీని ఫలితం?

మన జనం ఇటువంటి ఆడంబరాలను, ఆర్భాటాలను మెచ్చి ఆనందించినా ఆనందిస్తారు, ఆడిపోసుకోనూ ఆడిపోసుకుంటారు. చెన్నారెడ్డిగారి నెల్లూరుకార్యక్రమం విషయంలో అదేజరుగుతున్నది. వ్యాఖ్యలు విమర్శలు, నిందలు ఆరోపణలు రహస్యంగానూ బహిరంగంగానూ వెలువడుతున్నా. పత్రికాప్రకటనలదాకా కూడా పోయింది. అనుచరుల అభిమానం అత్యధికంగా ప్రదర్శించినదంతా కొత్తకాదు; గిట్టనివారు చేసిన దుష్ప్రచారమూ కొత్త కాదు. తాముచేస్తే నీతి, పాలకపార్టీవారు చేస్తే అవినీతి అనడం ప్రతిపక్షాలకు మామూలే. అటువంటి విమర్శలకు మాత్రం రెడ్డి సమాధానం చెప్పవలసిందే!–

షష్టిపూర్తి పిలిచి సత్కారమొనరిస్తె
ఆంధ్రముఖ్యమంత్రి నాదరిస్తె
యింతదంశ చేసి ఏమేమ్మొనాస్తుంది
కానిగ్రాహపు, యీర్ష్య కడుపు మంట!

ఏమైనా ప్రజలు నిరాడంబరతను కోరుతున్నారు, దాన్ని హర్షిస్తున్నారు. అధికారంలో వున్నవారు దాన్ని మనసులో పెట్టుకోవడం అవసరం. నిరాడంబరతలో వుండే ఆత్మానందం ఆడంబరతలో వుండదు.

। । ।

గురుశిష్యులిద్దరికీ అనంతప్ప స్థైర్యం కనబడింది. కీర్తికాలాలకి నాలుగు గంటలు ఆలస్యంగా వస్తే ముందుగా వచ్చినట్లు సంతోషపడాలన్నట్లుగా మొగ్గు. చెన్నారెడ్డికి ప్రజల ఓపికను పరీక్ష. దానికి చెప్పాలి ఏడుగంటలంటే పదకొండుకు వచ్చారు. మరునాటి కార్యక్రమం రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది, సాయంత్రం అది నాలుగుగంటలైంది. అయినా ఆయనలో శ్రమగాని, అలసట గాని కించిత్ కూడా కనపడలేదు విసుగసలే అగుపడదు. ఆయన శరీరతత్వానికే ప్రత్యేకత: దానికి సంతోషమేకాని, విరి

—కొంచ 7వ పేజీలో


జనవరి 26

పవిత్ర వార్షికోత్సవం—ముమ్మాటికి శుభదినం.

ఈనాడు, 49 సంవత్సరాల క్రితం,
మనం పూర్ణ స్వరాజ్ సాధిస్తామన్న దృఢ
సంకల్పాన్ని ప్రకటించాం.

—ఈనాడు, 1950 లో రిపబ్లిక్‌గా, మనం ప్రకటించుకున్నాం.
న్యాయము, స్వేచ్ఛ, సమానత, సౌభ్రాతృత్వాలను పొందుపరుస్తూ
రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాము.

—రెండేళ్ల క్రితం దాదాపు ఇరవై నెలల్లో రాజ్యాంగ హామీ పొందిన
ప్రజాస్వామ్య పునఃస్థాపన కృషి ప్రారంభించాం.

—ఈ వార్షికోత్సవ సందర్భంగా—

మన స్వేచ్ఛను తిరిగి స్థాపించుకోగలిగినందుకు
ధన్యవాదాలు తెలుపుకుందాం.

స్వేచ్ఛ, సమానతల సాధనలో అసువులు బాసినవారి
కలలు పండేట్టు కృషి చేద్దాం.

సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని త్వరలో
సాధించేందుకు పునరంకితమవుదాం.

DAVP-

davp. 78/418

# తెలంగాణా దురాచారాన్ని తెర కెక్కిస్తున్న యువకులు!

తెలుగు సినిమా రంగంలో కొన్ని దశాబ్దాలుగా పాతుకపోయి, పరిశ్రమను ప్రేక్షకుల్ని పెడమార్గం పట్టించిన నమ్మకాలు, పద్ధతులు, విలువల్ని పడగొట్టాలని, సినిమా పరిశ్రమను చైతన్యవంతంగా సహజ పరంగా అవగాహనచేసుకొని, సామాజిక ప్రయోజనం సాధించాలని తపనతో వచ్చే ఒక కొత్తతరం ముందుకు తోసుకువస్తూందని 'తరంమారింది', 'ఈ చిమ్మటి బ్రతుకులు' వంటి చిత్రాలు చూపాయి. తెలియజేస్తే 'ఒక ఊరి కథ' ఆ భావాన్ని నిర్ధారణ చేసింది. దాదాపు అన్నీ ఆర్థికంగా దెబ్బతిన్న చిత్రాలే అయినా, యువతరం వెనకడుగు వెయ్యకపోవడం సంతోషించాల్సిన పరిణామం.

ఒకప్పుడు అక్కినేని, అభిరుచి కలిగిన క్లాస్ చిత్రనిర్మాణ కంకణబద్ధులై ఒక సంస్థ స్థాపించి, నామమాత్రం క్లాస్ అనుకునే ఒకటి రెండు చిత్రాలు నిర్మించి, చేతులు కాలినాయని ఆకులు పట్టుకున్నారు. అంతటితో వాణిజ్యపథానికే దోహదపడ్డం సదరు క్లాస్ సంస్థ గోల్ కావడం పాఠకులకు తెలియనిదికాదు. అది ప్రసిద్ధ పురుషుల తీరక్కం!

అయితే ఈ కొత్తతరంలో కానవచ్చేది- ఆశయాల్లో కానరానిది-చిత్తశుద్ధి, సామాజిక దృష్టి. ఈ కోవకు చెందిన హైదరాబాదు యువకులు బి. నరసింగరావు, రవీంద్రనాథ్ తదితరులు నిర్మించిన 'మాభూమి'ని ఇటీవల పరిచయం చేశాం. అప్పుడు శివారెడ్డి, అల్లి వెంకటస్వామి నాయుడు అనే ఇద్దరు యువకులు తెలంగాణాలో 'జోగులు' అనే సామాజిక దురాచారాన్ని ఇతివృత్తంగా చిత్రం నిర్మిస్తున్నారు.

'జోగులు' అన్నది ఒక మూఢాచారం. వెనకటి రోజుల్లోని దేవదాసీల వంటిది. ఇప్పటికీ ఈ ఆచారం తెలంగాణా ప్రాంతంలో పల్లెటూళ్లల్లో ఉందట. ఇంట్లో ఎవరికైనా పెద్దజబ్బుచేస్తే, ఒక ఆడపిల్లను 'జోగు' కిస్తామని మొక్కుకుంటారట. ఆ

### సినిమా

పిల్లను 'జోగులు' అంటారు. ఆమెకు పెళ్లి పెటాకులు ఉండవు. గ్రామంలోని పెద్ద రైతుకు ఆమె ఉంపుడుగత్తెగా ఉండాలి. అందరి లైంగికావసరాలు తీర్చాలి. దీన్ని ఇతివృత్తంగా తీసుకొన్నారు ఆ యువకులు ఒక చిన్నపల్లెలో నలభై రోజుల్లో చిత్ర నిర్మాణం పూర్తిచేశారు. దీనికి కథ, మాటలు శివారెడ్డి, దర్శకుడు అల్లి వెంకటస్వామినాయుడు నటులందరూ కొత్తవారే. నిజానికి 'నటుల' నదగిన వారెవరూ లేరు ఇందులో, ఆ గ్రామాలలోనివారినే ఉపయోగించుకొన్నారట.

'ఒక ఊరికథ' లోని పెద్ద లోపం సంభాషణలు వాతావరణం అంతా తెలంగాణాదే అయినా, సంభాషణల్లో మాత్రం సర్కారు జిల్లాల యాస కనబడింది. ఈ చిత్రంలో సహజత్వం కోసం ఆ గ్రామస్థుల మాటల్నే వాడారట. రచయిత రాసిన మాటలను ఆ గ్రామస్థులు ఎట్లా పలుకుతారో అట్లాగే రికార్డు చేస్తారట.

వెంకటస్వామినాయుడు పూనా ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన యువకుడు. ఈ చిత్రానికి కెమెరామెన్లు శీలా విరాజా, కె. సిరా ఆర్. ఎస్. అగర్వాల్ ఈయన కూడా పూనా సంస్థకు చెందినవాడే చిత్ర నిర్మాణం పూర్తయిందట. విడుదలకు వేచివుందాం.

## విశ్వనాథ్ చిత్రద్వయం

ప్రముఖ దర్శకుడు కె. విశ్వనాథ్ త్వరలో రెండు చిత్రాలు ప్రారంభించనున్నారు. వేటూరి రాసిన "సిరికాకొలను చిన్నది" అన్న నాటికను విశ్వనాథ్ తెరకెక్కిస్తారట. కృష్ణదేవరాయల కాలంనాటి ఒక దేవదాసీగాథను ఆధారంగా చేసుకొని వేటూరి ఈనాటిక రాశారు. దీనిని విశ్వనాథ్ అదేపేరుతో చిత్రీకరిస్తారట.

ఆయన రెండవ చిత్రం "శంకరాభరణం" కర్ణాటక సంగీతపు చారిత్రక వైభవానికి అద్దం పట్టనున్న ఈ చిత్ర కథను విశ్వనాథ్ రచించారట.

## బాపూ సీతాకళ్యాణం

బాపు దర్శకత్వంలో వెలువడిన కమ

—కొరవ 10 వ పేజీలో.

# ఆడదంటే అలుసా- ఆడవాళ్ల ఆగ్రహం!

'ఆడదంటే అలుసా'? ఆట. 'ఆడది' అన్నమాటలోనే 'అలుసు' చూపించారు. స్త్రీజాతి మీద వీరికి ఏమాత్రం గౌరవం లేదని అర్థమవుతూంది.

ఐనా పేరును బట్టి చిత్రం బాగోగులు నిర్ణయించకూడదు గనుక చూడ్డానికి వెళ్ళాం. స్త్రీని ఇంత చవకబారుగా, ఇంత అలుసుగా, ఇంతహీనంగా చూపిన చిత్రం మరొకటి లేదు. అర్థంపర్థంలేని కోర్టు దృశ్యం ఒకటి పెట్టారు. అందులో ఒక ఫ్లాష్‌బ్యాక్, మానభంగ దృశ్యాలు. అవి చూస్తుంటే ఆడవాళ్ళకు అవమానకరంగాను, పరమనీచంగాను ఉంటాయి. మగవాళ్లు - సంస్కారులైన మగవాళ్లు కూడా అవేమంత గౌరవప్రదమైన దృశ్యాలుగా భావించలేరు. కోర్టులో అసందర్భమైన అసభ్యకరవాదనలు, వాటివెనుక ఎప్పుడో ఎక్కడో జరిగిన లేడీ డాక్టర్ రేప్ ఉదంతం-ఇవన్నీ చూస్తుంటే ప్రేక్షకులను నీచంగా ఆకర్షించడం, సంస్కారహీనులైన వార్ని ఆకట్టుకోవడం తప్ప దర్శకుడికి మరొక లక్ష్యముంటూలేదని తేటతెల్లమౌతుంది. మురళీమోహన్, ప్రభ ఒకరిపై ఒకరుపడి దొర్లడం వగైరా పడక దృశ్యాలను సభ్యమానవు లెవ్వరూ సహించలేరు. నిజానికి రాష్ట్రంలోని స్త్రీలందరూ ఏకమై ఈ చిత్రాన్ని తగలబెట్టినా పాపం లేదనిపిస్తూంది. ఇది సినిమా కాదు. ఒక 'బ్లూఫిల్మ్' వంటిది దీన్ని ప్రభుత్వం వెంటనే నిషేధించకపోతే, స్త్రీలందర్నీ అవమానించినట్లవుతుంది. ఇక ఆ యువతి-సంఘానికి ఒక చీడపురుగు, భారత స్త్రీకి పరమ శత్రువు. ఆ డ్యాన్సులు-ఎంత డబ్బు ఇచ్చినా మాత్రం, సిగ్గుండక్కర్లే? ఈమెను సినిమా రంగాన్నుంచి ఎంత త్వరగా బహిష్కరిస్తే అంతమంచిది

### వేదిక

తన శరీరాన్ని అసభ్యంగా చూపించుకోడానికి ఆమెకు సిగ్గులేకపోతేపోయిందికానీ, అందువల్ల సినిమా హాల్లోని స్త్రీలందరూ తలలు వంచుకోవల్సివస్తూంది.

మురళీమోహన్, నరసింహరాజు, ప్రభ కాంచన, జయలక్ష్మి వగైరా నటీనటులు ఈ చిత్రంలో నటించి తమ పేరు పోగొట్టుకొన్నారు. నటులకు డబ్బే ప్రధానంకాదు ప్రజల్లో ఒక ఇమేజ్ వుండాలి. అది పోయిన తర్వాత డబ్బు గౌరవాన్నివ్వదు.

'ఆడదంటే అలుసా' చిత్రం స్త్రీజాతికే అవమానం. దీన్ని గూర్చి, దీని కథా కమామీషును గూర్చి సమీక్షించడం అనవసరం. స్త్రీని నలుసుకంటే హీనంగా,

—కొరవ 10 వ పేజీలో


శ్రీ నాగార్జున కృష్టాప్రత్తి విత్తనములు

నాణ్యమైన, మొలక గ్యారంటీగల శుద్ధిచేయబడిన (డిలింటెడ్)

నాగార్జున కృష్టాప్రత్తి విత్తనములువాడి

అధిక దిగుబడులను పొందండి

— ఉత్పత్తిదారులు —

శ్రీ నాగార్జున సీడ్సు

ఫోన్: 159

రామమూర్తి నగర్ - కావలి.

గమనిక:- మా డీలర్స్ అందరివద్ద లభించును



ఖచ్చితంగా గ్రోమోర్ ఎరువులే కొనండి

ఇదే గ్రోమోర్ గుర్తు




గ్రోమోర్ 28-28-0

గ్రోమోర్ 14-35-14

చేనుకు చేవ, రైతుకు రొక్కం-గ్రోమోర్

FDS-CFL-783 TEL



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో



ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద వ్రాయబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు______
విలాసము______
______PIN______


కేసరి కుటీరం (ప్రైవేటు) లిమిటెడ్ - రాయపేట, మద్రాసు-14-

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్

# నెల్లూరు లయన్సు క్లబ్

నెల్లూరు

(స్థాపితము : 196 )



## తుఫానుబాధితుల పునరావాస గృహపథక ప్రారంభోత్సవము

1976 సం. నవంబరులో సంభవించిన తుఫానువల్ల నిరాశ్రయులైనవారికి నెల్లూరునుండి ఉత్తరముగా 18 మైళ్ళలో అనంతవరం గ్రామ సమీపములో నెల్లూరు లయన్సుక్లబ్‌వారిచే రెండులక్షలకుపైగా వ్యయముతో నిర్మించబడిన 70 ఇళ్ళ కాలనీని

# శ్రీ కె. సి. అబ్రహాంగారు

(గవర్నర్, ఆంధ్రప్రదేశ్)

**31-1-1979 బుధవారంనాడు సాయంత్రం 4-30 గంటలకు ప్రారంభోత్సవం గావించెదరు**

### — గతంలో నెల్లూరు లయన్సు క్లబ్‌వారు నిర్వహించిన సేవా పథకాలు —

1) వైద్యసదుపాయంలేని గ్రామాలలో (కసుమూరు, బ్రహ్మదేవి, ములుమూడి వగైరా) క్లబ్ డాక్టర్లచే ఉచిత వైద్యపరీక్ష. చికిత్స
2) సౌత్‌మోపూరు, అనంతపురం పొదలకూరు, నెల్లూరులలో ఉచిత నేత్రచికిత్సా శిబిరాలు
3) రూ. 7,000 లతో దర్గామిట్టలో అంధ బాలుర పాఠశాలకు భవనము, భావి వగైరా
4) నెల్లూరు పట్టణములో బస్సు షెల్టర్ల నిర్మాణము
5) కాలేజి, హైస్కూలు విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు
6) పసిబిడ్డలకు వ్యాధినివారణ (పోలియో, ధనుర్వాతం, కక్కాయిదగ్గు వగైరా) టీకాలు
7) క్రీడాసంస్థలకు ధనసహాయ, ప్రోత్సాహము,
8) స్కూలుపిలలకు ఉచిత వైద్యపరీక్ష
9) కుసుమహరిజనవాడలో స్కూలుకు భవన నిర్మాణానికి ధనసహాయము

### — చేపట్టనున్న కార్యక్రమాలు —

1) నెల్లూరు సమీపంలో ఉచిత నేత్రవైద్య చికిత్సాశిబిరం 2) స్కూలుపిల్లలకు ఉచిత పోషకాహార పథకము 3) వెనుకబడినజాతి పిల్లలకు ఉచిత వైద్యసదుపాయం
4) విద్యార్థులకు స్కాలరుషిప్పులు

**లయన్: కె. పద్మనాథరెడ్డి**
(హోటల్ స్వప్న) అధ్యక్షుడు.

**లయన్: డి. మోహనరెడ్డి**
కార్యదర్శి.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparaluvari Street, Nellore-(A P.)